# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 94 ప్రకాశం, ఆదివారం 04- 01 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## ఆక్రమణకు గురవుతున్న మార్కాపురం చెరువు...



క్రైమ్ కౌంటర్ న్యూస్ ...మార్కాపురం జిల్లా....చెరువు కబ్జా అవుతున్న పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు...మార్కాపురం చెరువు గుండా ఃఃభ్రమఃఃరా వెంచర్ వరకు నిర్మించిన అనుమతి లేని రెండు వరుసల తారు రోడ్డు...

చెరువు ను చీల్చి, చప్టాలు కట్టేసేందుకు అనుమతి ఇచ్చిన రెవెన్యూ శాఖ అధికారులు...

చెరువు విస్తీర్ణం ఎం?

ఆక్రమించింది ఎం?

ఇక మిగిలిన చెరువు ఎం?

మార్కాపురం చెరువు కు చెప్పుకోలేని కష్టాలు, తమ కష్టాలను ఎవరికి చెప్పుకోలేక తల్లడిల్లి పోతున్న మార్కాపురం జిల్లా ప్రజలు.


ఇప్పటికైనా మార్కాపురం జిల్లా ఉన్నత అధికారులు చెరువుపై దృష్టి పెడతారో లేదో, వేచి చూడాలి మరి..

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఓబయ్య




క్రైమ్ కౌంటర్ న్యూస్ ...మార్కాపురం జిల్లా... పొదిలి సీఐ రాజేష్ ని ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలమాలవేసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో విధాల సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. మాదిరెడ్డిపాలెం సొసైటీ డైరెక్టర్ బత్తిన ఓబయ్య పొదిలి మండల టిడిపి యువ నాయకులు బత్తిన వెంకటరావు చల్లా ఏడుకొండలు రవి.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



పామూరు, జనవరి 3, క్రైం కౌంటర్ భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు వీరభద్రపురం ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు బి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలికల విద్య కొరకు నిరంతరం పోరాటం చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిన క్రాంతి జ్యోతి, సంఘ సంస్కర్త, భారత దేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే అని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల లో పని చేస్తున్న సీనియర్ మహిళా ఉపాద్యాయురాలు అనంత నాగలక్ష్మీ, ఖాదర్ బీ, నవ్య లను ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్ రెడ్డి, అనంత నాగలక్ష్మీ, ఎన్ జనార్ధన్,రామచంద్ర రెడ్డి, టి. రమేష్, షేక్ ఖాదర్ బీ,ప్రదీప్ కుమార్, నవ్య ,ప్రసాద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఇన్వర్టర్ బహూకరణ.. పావలి తిరుపతయ్య (రిటైర్డ్ వీఆర్ఓ)



పామూరు, జనవరి 3, క్రైం కౌంటర్ పామూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం పామూరు పట్టణానికి చెందిన రిటైర్డ్ వీఆర్ఓ పావలి తిరుపతయ్య 20000 రూపాయలు విలువ చేసే ఇన్వర్టర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఎంఈఓ 1 పెద్దిరెడ్డి కోటిరెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు సమక్షంలో బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యం కోసం,పాఠశాల అభివృద్ధికి తోడ్పడిన పావలి తిరుపతయ్యను అభినందించారు. అనంతరం వారిని శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుత్తి సునీల్ కుమార్, బసవయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శనివారం అన్న వితరణ కార్యక్రమం.. డాక్టర్ మల్లికార్జున రెడ్డి

పామూరు, జనవరి 3, క్రైం కౌంటర్ ప్రతి శనివారం అన్న వితరణ కార్యక్రమం జరుపబడుతుందని పామూరు పట్టణానికి చెందిన రమణమ్మ మెమోరియల్ మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ మల్లికార్జున రెడ్డి మరియు యువసముద్రం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి మాధవరెడ్డి లు తెలిపారు. అందులో భాగంగా పామూరు పట్టణంలో నెల్లూరు రోడ్లో ఉన్న వెంగల్ రెడ్డి కూరగాయలు షాపువద్ద డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి , పి మాధవరెడ్డి కుటుంబ సభ్యులు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పి జయరాం రెడ్డి, దీప్తి ప్రియ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు. ఇప్పటివరకు వైద్య రంగంలో విశేష సేవలు అందిస్తూ మరియు సామాజిక రంగంలో సేవలు చేస్తున్నటువంటి డాక్టర్ పి మల్లికార్జున రెడ్డిని పలువురు అభినందించారు.








క్రైమ్ కౌంటర్ న్యూస్... ని మార్కాపురం జిల్లా...నిఈ నెల 7వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్స్ నిర్మాణ పనుల భూమి పూజ కార్యక్రమానికి విచ్చేయనున్న నేపథ్యంలో హెలిప్యాడ్, సభ ఏర్పాటు నిమిత్తం గంటవానిపల్లి మరియు ప్రాజెక్టు టన్నెల్ ప్రదేశాలను సందర్శించి ముందస్తు ఏర్పాట్లను మార్కాపురం , గిద్దలూరు, కనిగిరి శాసన సభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి, శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి, డా ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీ వి హర్షవర్ధన్ రాజు లతో కలసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీ పి రాజాబాబు.నినిజిల్లా కలెక్టర్ వెంట మార్కాపురం ఇంచార్జి సబ్ కలెక్టర్ శ్రీ శివ రామిరెడ్డి, కనిగిరి ఆర్డీఓ శ్రీ కేశ వర్ధన్ రెడ్డి, వై పాలెం నియోజక వర్గం టీడీపీ ఇంచార్జి శ్రీ ఎరిక్షన్ బాబు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.....

## సాయి శ్రీ అక్షయ ఇన్ ఫ్రా క్యాలెండర్ ఆవిష్కరణ

### నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి దంపతులు



నెల్లూరు కంచర్ల మల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి , నెల్లూరు పార్లమెంటు నియోజవర్గ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ఏమి రెడ్డి ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగాసాయి శ్రీ అక్షయ ఇ(న్ఫ్రా కేలండర్ ను వేమిరెడ్డి రెడ్డి దంపతులు నివాసములో శనివారంఆవిష్కరించారు . ఆర్ వి కృష్ణ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే మరియు షేక్ ఫాతిమా జయంతి వేడుకలు



పామూరు, జనవరి 3, క్రైం కౌంటర్ పామూరు పట్టణంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో సామాజికవేత్త జొన్నలగడ్డ గోవిందయ్య అధ్యక్షతన ఘనంగా సావిత్రిబాయి పూలే మరియు షేక్ ఫాతిమా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు గా ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు గుత్తి రమణయ్య , ఎకనామిక్స్ లెక్చరర్ మురళి , మాలల సంక్షేమ సంఘం పామూరు బాధ్యులు కోలినేని బాలు, రాజశేఖర్, పోతురాజు గాలంకి మాల్యాద్రి, జొన్నలగడ్డ శ్రీరాములు మరియు ప్రజాసంఘాల నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు,నాగూర్ భాష, పోలినేని సిద్దయ్య తదితరులు పాల్గొని జయంతిని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఫాతిమా బేగం బాలిక విద్యకు చేసిన కృషిని గురించి భారత దేశంలో మూఢనమ్మకాలను నిర్మూలించడానికి ఆ రోజుల్లో చేసిన త్యాగాన్ని వివరిస్తూ వారిద్దరికీ ఘనమైన నివాళులు అర్పిస్తూ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలతో గౌరవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో పలు విభాగాల ఏర్పాటుకు ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్






**క్రైమ్ కౌంటర్ న్యూస్..మార్కాపురం జిల్లా...** నూతనంగా ఏర్పాటైన మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని శనివారం జిల్లా ఇంచార్జ్ ఎస్పీ , సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణాన్ని, వివిధ విభాగాల నిర్వహణకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను ఎస్పీ , పరిశీలించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో డిసిఆర్బీ, స్పెషల్ బ్రాంచ్, ఐటి కోర్, డిపిఓ తదితర కీలక విభాగాలను ఏర్పాటు చేయుటకు అనువైన పలు ప్రదేశాలను జిల్లా ఎస్పీ , స్వయంగా పరిశీలించారు.

అదేవిధంగా పోలీస్ కార్యాలయానికి అనుబంధంగా ఉన్న క్వార్టర్స్ చుట్టూ ఉన్న ప్రాంతాలను పరిశీలించి, అక్కడ మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, పరిశుభ్రతపై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బందికి అవసరమైన వసతులను మెరుగుపరచాలని, కార్యాలయాల్లో సమర్థవంతమైన నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

జిల్లా ఎస్పీ , వెంట మార్కాపురం డిఎస్పి యు నాగరాజు,ఎఆర్ డిఎస్పీ కె. శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ యం. శ్రీనివాసరావు, మార్కాపురం సిఐ యం. సుబ్బారావు, మార్కాపురం టౌన్ ఎస్ఐలు సైదులు బాబు మార్కాపురం రూరల్ ఎస్ఐ అంకమ్మరావు, పెద్దారవీడు ఎస్సై సాంబశివయ్య మరియు సిబ్బంది ఉన్నారు...

## కావలి వ్యవసాయ మార్కెట్‌లో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీలు..

### రైతుల సమస్యలపై నేరుగా అడిగి తెలుసుకునే ఎమ్మెల్యే

**,కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**వ్యవసాయ మార్కెట్‌లో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీలనునిర్వహించి మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. రైతులకు అందుతున్న సదుపాయాలు, కొనుగోలు విధానం, ధరల నిర్ణయ ప్రక్రియ, తూకాల్లో పారదర్శకత వంటి కీలక అంశాలపై మార్కెట్ అధికారులు వద్ద నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డులో పంటలు తీసుకొచ్చే రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తెలుసుకునేందుకు ఆయన రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. తూకాల్లో అవకతవకలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు నష్టం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు.మార్కెట్ యార్డులో శుభ్రత లోపాలు ఉన్న ప్రాంతాలు, మౌలిక సదుపాయాల కొరత ఉన్న ప్రదేశాలను స్వయంగా పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్లు, వేటింగ్ షెడ్లు, పార్కింగ్ వంటి సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని గుర్తించి, తక్షణమే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "రైతుల కష్టాలను ప్రభుత్వం పూర్తిగా అర్థం చేసుకుంటోంది. రైతులకు అనుకూలంగా మార్కెట్ నిర్వహణ ఉండాలి. కావలి వ్యవసాయ మార్కెట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని తెలిపారు.అనంతరం మార్కెట్ అభివృద్ధి అంశాలపై ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గారు సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ డైరెక్టర్‌తో ప్రత్యేకంగా చర్చించారు. మార్కెట్ ఆధునీకరణ, మౌలిక సదుపాయాల విస్తరణ, పారదర్శక కొనుగోలు వ్యవస్థ అమలుపై కీలక సూచనలను చేశారు.








**క్రైమ్ కౌంటర్ న్యూస్...నిమార్కాపురం జిల్లా ....** నిబెస్తవారిపేట మండలం గాలిజెరుగుళ్ల గ్రామం లో గత 21 సంవత్సరం దేశ రక్షణ కోసమే ఆర్మీ జవాన్ గా ఉద్యోగం చేసి సుబేదార్ పోస్టులో పదవి విరమణ చేసినటువంటి శ్రీ వీరమల్లు వెంకట ప్రసాద్ ,కి గ్రామ ప్రజలు మరియు బంధుమిత్రులు అందరూ కలిసి ఘనంగా స్వాగతం పలికే మరియు సన్మానం ఏర్పాటు చేశారు ఈ సన్మాన సభలో సన్మానకరమైనటువంటి వెంకట ప్రసాద్ , భావితరానికి సూటిగా ఈ విధంగా చేయాలి ఈ విధంగా ఆర్మీలో క్రమశిక్షణ ఏ విధంగా ఉంటుంది వాటి గురించి చక్కగా వివరించడం జరిగింది...

## మాలకొండసేవలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**మండలం లోని మాలకొండలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు శనివారం దర్శించుకున్నారు. ఆయనతో పాటు ఆయన సతీమణి సౌజన్య, కుమారులు అవినాష్, సందీప్ స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలను చేశారు. గోశాలకు వెళ్లి గోవులకు పండ్లు నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన దంపతులకు ఆలయ అధికారులు స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అన్నదాన సత్రాన్ని ఆయన పరిశీలించి, భక్తులకు ప్రసాదం వడ్డించారు. పదార్థాల నాణ్యత గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. అన్నదాన సత్రం పరిశుభ్రంగా ఉండేటట్లు జాగ్రత్త తీసుకోవాలని, భక్తులకు ఇబ్బంది కలగకూడదని అధికారులకు సూచించారు.

అమ్మవారి కొండపై నుంచి దిగివచ్చే మెట్లు మార్గంలో అనుమతి లేకుండా తినుబండారాలు అమ్ముతుండడాన్ని ఆయన గమనించి, వాటిని అక్కడి నుంచి తొలగించాలని ఈవోను ఆదేశించారు. ఆయన వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, కందుకూరు పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, ప్రగడ నరసింహం, పరిటాల భాస్కర్, చుండి అక్కయ్య తదితరులు ఉన్నారు.

## జడ్పీ సమావేశము



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** నగరములో దక్షిణ బైపాస్ వద్దనున్న పాత జడ్ పి సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలోఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న స్వామిని దర్శించుకున్న వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ సమన్వయ కర్త వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఏసి సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేషు, కనిగిరి మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ శనివారం దర్శించుకున్నారు.

## కళుగోళమ్మ తల్లి దేవస్థానం సంక్రాంతి సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ .. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి కంచర్ల మల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**పట్టణం 10వ వార్డులో మాలపాలెంలో శ్రీశ్రీశ్రీ కళుగోళమ్మ తల్లి దేవస్థానంలో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు , గ్రామోత్సవానికి సంబంధించిన గోడపత్రికను టిడిపి కార్యాలయంలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణా రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా శనివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మేడికొండ సుకుమార్ , సీనియర్ నాయకులు యల్లంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.సంక్రాంతి సంబరాలు గ్రామోత్సవాన్ని గ్రామ ప్రజలంతా ఐక్యంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.సంప్రదాయాలను కాపాడే ఇలాంటి ఉత్సవాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 10వ, 11వ వార్డులకు చెందిన పలువురు పాల్గొన్నారు సుదర్శన రమేష్ పి.సి. రామారావు , బొడ్డు వెంకటనారాయణ మొలతాటి విజయ్ కుమార్ , గుండాల దుర్గాప్రసాద్ పాల్గొనగా, కమిటీ సభ్యులు ఆత్మకూరి శ్రీనివాసులు, ఆత్మకూరి శివకృష్ణ, ఆత్మకూరి సుమన్, బిల్లా దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లారీలకు ప్రవేశం నిషేధం.. సి ఐ అన్వర్ భాషా



**క్రైం కౌంటర్ ప్రతినీధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు** ,పట్టశీణలో రోడ్డు డివైడింగ్ , పనులకు ఆటంకం కలగకుండా ఉండుటకుపొట్టు లారీలు, పొట్టు ట్రాక్టర్లు, కట్టెల ట్రాక్టర్లు , టిప్పర్లు ) ఉదయం 08.00 గంటల నుండి రాత్రి 08.00 గంటల వరకు నిషేధిశీచామని సిఐ అన్వర్ భాషా తెలిపారు. పామూరు బస్టాండ్ నుండి గుడ్లూరు రోడ్డు జంక్షన్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపుల వారు , పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి క్లబ్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపుల వారు తమ షాపుల ముందు పార్కింగ్ చేయు వాహనాలను క్రమబద్ధంగా ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేసుకోవలసిందిగా తెలియ జేశారు.. తోపుడు బండ్ల వారు తోపుడు బండ్లను రోడ్డులలో పెట్టకుండాసహకరించవలసిందిగా కోరారు. ప్రజలందరూ పట్టణం లో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా సహకరించాలనీ పేర్కొన్నారు.ఎవరైనా నిబంధనలు పాటించకుండా ట్రాఫిక్ కు అంతరాయం కలిగించినట్లు అయితే వారిపై చట్ట పరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు.



## దేవస్థాన ఖాళీ స్థలముల వేలం.. 65,90,000 ఆదాయం

**పామూరు, జనవరి 3, క్రైం కౌంటర్**

మార్కాపురం జిల్లా పామూరు మండలం మరియు పామూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ మదన వేణుగోపాల స్వామి ఆంజనేయ స్వామి దేవస్థానములు మరియు శ్రీ భుజంగేశ్వర స్వామి దేవస్థానంలకు చెందిన హక్కు అనుభవము కలిగిన ఖాళీ స్థలములను, కమిషనర్, దేవదాయ ధర్మదాయ శాఖ, విజయవాడ వారి అనుమతి ఉత్తర్వుల మేరకు శనివారం సదరు దేవస్థానముల ప్రాంగణంలో 11 సంవత్సరాల లీజుకు (సంవత్సర బాడుగ చొప్పున) కె.బి. శ్రీనివాసరావు, ఉప కమిషనర్, దేవదాయ శాఖ, గుంటూరు వారి పర్యవేక్షణలో, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ గిరిరాజు నరసింహబాబుచే బహిరంగ వేలంపాటలు నిర్వహించబడినవి. ఈ వేలంపాటల ద్వారా మొత్తం రూ. 65,90,000/– ఆదాయం లభించినది.

శ్రీ మదన వేణుగోపాల స్వామి ఆంజనేయ స్వామి దేవస్థానములు

సంబంధించి సర్వే నం. 406/1సి బిట్–1 / విస్తీర్ణం: 2.00 ఎకరాలు
వేలంపాటదారు దుగ్గినేని వెంకట్రావు (తండ్రి: కృష్ణమూర్తి)
బాడుగ: రూ. 11,40,000/–
సర్వే నం. 406/1ఏ బిట్–3 / విస్తీర్ణం: 0.05 ఎకరాలు వేలంపాటదారు: నాగి దుర్గప్రసాదు (తండ్రి: వెంకటస్వామి)
బాడుగ: రూ. 2,20,000/–
సర్వే నం. 382/2సి బిట్–2 / విస్తీర్ణం: 2.00 ఎకరాలు
వేలంపాటదారు: మద్దుల శ్రీనివాసులు (తండ్రి: రత్నం)
బాడుగ: రూ. 16,55,000/–

శ్రీ భుజంగేశ్వర స్వామి దేవస్థానం

సర్వే నం. 424/6 బిట్–1 / విస్తీర్ణం: 0.37 ఎకరాలు
వేలంపాటదారు: ధనియాల ప్రభాకర్ (తండ్రి: వెంకటేశ్వర్లు)
బాడుగ: రూ. 70,000/–
సర్వే నం. 429/1 బిట్–1 / విస్తీర్ణం: 1.68 ఎకరాలు
వేలంపాటదారు: గంగవరపు రవీంద్రబాబు (తండ్రి: వెంకటస్వామి)
బాడుగ: రూ. 2,20,000/–
సర్వే నం. 409/6 బిట్–1 / విస్తీర్ణం: 2.00 ఎకరాలు
వేలంపాటదారు: దోరశీల కోటిరెడ్డి (తండ్రి: బాలిరెడ్డి)
బాడుగ: రూ. 2,30,000/–
సర్వే నం. 442/3 బిట్ 3 / విస్తీర్ణం: 2.00 ఎకరాలు
వేలంపాటదారు: మద్దుల శ్రీనివాసులు (తండ్రి: రత్నం)
బాడుగ: రూ. 30,55,000/–
మొత్తం ఆదాయం: రూ. 65,90,000/–

ఈ కార్యక్రమంలో
సుధాకర్ (సూపరింటెండెంట్, దేవదాయ శాఖ, గుంటూరు),
స్థానిక సి.ఐ శ్రీనివాసులు, ఎస్.ఐ అనుక్ గార్లు,
వి.వి.ఎల్. రవీంద్రనాథ్ (కందుకూరు గ్రూప్ కార్యనిర్వహణాధికారి),
వంశీ (భైరవకొన కార్యనిర్వహణాధికారి),
యూ. శ్రీనివాసరావు (జె. పంగలూరు కార్యనిర్వహణాధికారి),
నర్రా నారాయణ రెడ్డి (కొణిజేడు గ్రూప్ కార్యనిర్వహణాధికారి),
పప్పు కార్తీక్ (కందుకూరు గ్రూప్ కార్యనిర్వహణాధికారి),
దేవస్థాన సిబ్బంది మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇస్కాల సుబ్రహ్మణ్యం వర్ధంతి పేదలకు దుప్పట్లు పంపిణీ



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ప్రముఖ కొబ్బరికాయల వ్యాపారి కీర్తిశేషులు ఇస్కాల సుబ్రహ్మణ్యం (బుజ్జి) ప్రథమ వర్ధంతి సందర్భంగా సోదరులు ఇస్కాల మురళీకృష్ణ ధర్మపత్ని శోభారాణి చేతుల మీదుగా వందమందికి పైగా నిరుపేదలకు దుప్పట్లు ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ కీర్తిశేషులు ఇస్కాల సుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. ఇస్కాల సుబ్రహ్మణ్యం బ్రతికున్న సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, మానవతా ప్రెసిడెంట్ గుర్రం చిన అల్లూరయ్య, వారి కుటుంబ సభ్యులు ఇస్కాల శ్రీను దంపతులు, ఇస్కాల ప్రతాప్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా..,** ఈరోజు కంభం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ,కి అందిన విశ్వసనీయ సమాచారము మేరకు, వారి సిబ్బందితో కలిసి అర్ధవీడు మండలం మాగుటూరు గ్రామంలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో గ్రామ రెవెన్యూ అధికారుల సమక్షంలో, మాగుటూరు గ్రామానికి చెందిన బి. తిరుపాల్ (48 సంవత్సరాలు), తండ్రి: పుల్లయ్య అనే వ్యక్తి, తనకు చెందిన పొగాకు పంట పొలంలో అక్రమంగా ఏడు (07) గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు గుర్తించడం జరిగింది.

తదనంతరం, గ్రామ రెవెన్యూ అధికారుల సమక్షంలో సదరు గంజాయి మొక్కలను అక్కడికక్కడే పెకిలించడం జరిగింది. అనంతరం నిందితుడిని అతని పంట పొలంలోనే అదుపులోకి తీసుకొని, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కంభం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించడం జరిగింది.

ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది....



## డాక్టర్ ఉగ్ర ప్రమాణ స్వీకారోత్సవములో టిడిపి శ్రేణులు



**పామూరు, జనవరి 3, క్రైం కౌంటర్** ఒంగోలు పార్లమెంట్ ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులుగా ఎన్నికైన శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న పామూరు పట్టణ మండల ఉపాధ్యక్షులు అంచూరి వెంకటరెడ్డి , నీటి సంఘాల చైర్మన్ పాలపర్తి రమణయ్య, టిడిపి నాయకులు వరికూటి చిరంజీవి, గుత్తి రాజా ,మాలపాటి వెంకటేశ్వర్లు రెడ్డి, ఓగూరు నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు సరైన పత్రాలను కలిగి ఉండాలి ...

### ఎస్ ఐ కె అనూక్నిపామూరు,





**జనవరి 3, క్రైం కౌంటర్** నివాహనదారులు తమ వెంట డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ వంటి సరైన పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని శనివారం వాహనదారులకు పామూరు ఎస్ ఐ కె అనూక్ తెలిపారు. వాహనదారులు రవాణా నియమాలను పాటించి ట్రాఫిక్ రూల్స్ పాటించి గమ్యస్థానాలకు సురక్షితంగా వెళ్లాలని కోరారు. అనంతరం వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీలో డీసీసీ అధ్యక్షులను ప్రకటించిన కాంగ్రెస్

**క్రైం కౌంటర్ న్యూస్ :** న్యూఢిల్లీ, జనవరి 3: ఆంధ్రప్రదేశ్ జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులను పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం నాడు ఒక లిస్ట్ రిలీజ్ చేశారు. జిల్లాలు, ముఖ్య పట్టణాలకు కలిపి 41 మంది అధ్యక్షుల పేర్లను ఏఐసీసీ ప్రకటించింది. వీరి నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రకటనలో స్పష్టం చేశారు కేసీ వేణుగోపాల్. ప్రతి జిల్లాలకు ప్రత్యేకంగా నియమించిన ఏఐసీసీ పర్యవేక్షకులు.. అనేక సమీక్షలు, పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు, ముఖ్య వ్యక్తులతో చర్చలు జరిపి సమగ్ర నివేదికను సమర్పించారని.. ఆ నివేదికల ఆధారంగా కొత్త అధ్యక్షులను నియమిచండం జరిగిందని ప్రకటనలో పేర్కొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ..మార్కాపురం జిల్లా.**

నూతనంగా ఏర్పాటు కాబడిన మార్కాపురం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ఈ నెల 5వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ...

మర్కాపురం జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఇంచార్జి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు.

మార్కాపురం జిల్లా కేంద్రంలోని తర్లుపాడు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శ్రీ పి రాజాబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కాపురం జిల్లా పరిధిలోని మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, ఎర్రగొండపాలెం నియోజక వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లాకు సంబంధించిన అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.

జిల్లాలో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాల్లో రెవెన్యూ సిబ్బంది హాజరగుచున్నందున ఈ నెల 5వ తేదీన జరగవలసిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం వాయిదా వేయడం జరిగిందని, పిజిఆర్ఎస్ కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.....

## టీడిపి లో చేరిన 35 ముస్లిం కుటుంబాలు! ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**క్రైం కౌంటర్ ప్రతినిధి** ఉలవపాడు ,మండల కేంద్రంమైన ఉలవపాడు గ్రామానికి చెందిన 35 ముస్లిం కుటుంబాల వారు, క ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో శనివారం చేరారు. వారందరికీ ఆయన పసుపు కండువాలను కప్పి ఆత్మీయంగా పార్టీలోకి ఆహ్వానించారు .ఉలవపాడు పంచాయతీ 7వ వార్డు సభ్యుడు రఫీ సహా పార్టీలో చేరిన వారంతా మొదటినుంచి వైసీపీకి మద్దతుగా ఉన్నారు. కందుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న నిరంతర అభివృద్ధికి ఆకర్షితులై తామంతా టిడిపిలో చేరినట్లు వారంతా తెలియజేశారు. ఇకనుంచి ఇంటూరి నాగేశ్వరరావు వెంటే నడుస్తామని, టీడీపీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ఆయా కుటుంబాల్లోని మహిళలంతా కార్యక్రమానికి తరలివచ్చారు. ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గ చరిత్రలో ఎప్పుడూ లేనంతగా కూటమి ప్రభుత్వంలో పెద్దఎత్తున అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. కొత్తగా కొత్తగా పార్టీలో చేరిన వారందరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు.

ఉలవపాడు గ్రామానికి చెందిన పంచాయతీ వార్డు సభ్యుడు షేక్ రఫీతో పాటు 30 ముస్లిం కుటుంబాలు, ఎద్దు మాల్యాద్రి, జెట్టి కోటిరెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ బాబు, వెల్డింగ్ ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ల చట్టానికి సవరణ చేస్తూ ఉత్తర్వులు

**క్రైం కౌంటర్ న్యూస్ :** ప్రభుత్వం నకిలీ పత్రాలతో నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లను అరికట్టేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయడానికి జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో జాయింట్ కలెక్టర్, ఆర్డీవో సభ్యులుగా ఉంటారు. రిజిస్ట్రేషన్ చేసే అధికారి కావాలనే తప్పు చేస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. ఈ విషయాన్ని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ తెలిపారు. ఆయన ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు

# సినిమా



## అందంగా లేదు ఆమె హీరోయిన్ ఏంటీ అన్నారు..

సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది స్టార్ డైరెక్టర్స్ ఉన్నారు. తమ మార్క్ తో ప్రేక్షకులను అలరించిన వారిలో దర్శకుడు వంశీ ఒకరు. ఎన్నో సూపర్ హిట్స్ అందించి ప్రేక్షకులను మెప్పించారు వంశీ. ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించారు వంశీ. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆయన చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. వంశీ ఓ స్టార్ హీరోయిన్ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వంశీ, నటి భానుప్రియతో తన ప్రయాణం గురించి, ఆమె నటన గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. అలాగే హీరో వెంకటేష్ గురించి కూడా ఆసక్తికర కామెంట్స్ చేశారు. వెంకటేష్ ను హీరోగా అనుకున్న ఒక సినిమా ఆగిపోవడానికి గల కారణాల గురించి ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

తన చిత్రాలలో హీరోయిన్లలో భానుప్రియనే అత్యంత అందమైన అమ్మాయి అని వంశీ అన్నారు. ఆమెను హీరోయిన్‌గా ఎంచుకున్న తొలినాళ్లలో చాలామంది, తన కెమెరామెన్ హరి అనురాగ్ సైతం అభ్యంతరం వ్యక్తం చేశారని వంశీ గుర్తుచేసుకున్నారు. భానుప్రియ రంగు తక్కువగా ఉందని, మరో అమ్మాయి కల్పనను ఎంచుకోమని చాలా మంది చెప్పారు. కానీ తన మనసులో భానుప్రియనే సరైన ఎంపిక అని బలంగా నమ్మాను అని తెలిపారు. అయితే నిర్మాతలను ఒప్పించడానికి, భానుప్రియ ఫోటోసెషన్‌లో తీసిన ఫోటోలు పెద్ద ప్రింట్లను ప్రొడ్యూసర్స్ ఇంట్లో ఉంచాను. ఒకసారి అక్కడికి వచ్చిన దర్శకుడు కె. విశ్వనాథ్, భానుప్రియ ఫోటోలను చూసి "భలేగా ఉందోయ్" అని ప్రశంసించడంతో, నిర్మాతలకు ఆమెపై నమ్మకం కుదిరిందని వంశీ అన్నారు. దాంతో ఆమెను హీరోయిన్ గా పెట్టి సితార అనే సినిమా చేశారు వంశీ.

సితార సినిమా తర్వాత భానుప్రియ బిజీ అయ్యారని, అయితే ఆమెకు మోడరన్ డ్రెస్సులు వేసే పాత్రలు దక్కడం లేదని తెలుసుకుని, తన అన్వేషణ సినిమాలో ఆమెను మోడరన్ దుస్తులలో చూపించానని తెలిపారు వంశీ. ఆ తర్వాత ప్రేమించి పెళ్లాడులో చీరకట్టు, పెద్ద బొట్టుతోనూ, ఆలాపనలో క్లాసికల్ డాన్సర్‌గానూ ఆమెను చూపించానని, ఆలాపన తన దర్శకత్వంలో భానుప్రియ నటించిన ఆఖరి చిత్రమని పేర్కొన్నారు. భానుప్రియతో తదుపరి చేయాలనుకున్న గాలికొండపురం రైల్వే గేట్ అనే సినిమా ఆగిపోవడానికి గల కారణాలను వంశీ తెలిపారు. ఈ చిత్రానికి వెంకటేష్‌ను హీరోగా అనుకున్నారు. లతా మంగేష్కర్ మూడు పాటలు పాడగా, ఇళయరాజా, వేటూరి వంటి ప్రముఖులు కూడా పనిచేశారు. కథను వెంకటేష్ తండ్రి రామానాయుడు గారికి వేమూరి సత్యానారాయణ వివరించారు. కథ విన్న తర్వాత రామానాయుడు గారు, "ఇది హిచ్‌కాక్ సినిమా లాంటిది. హీరోయిన్‌కు లేదా దర్శకుడికి పేరొస్తుంది, మా అబ్బాయికి కమర్షియల్ ఇమేజ్‌కు ఇది సరికాదు" అని చెప్పి సినిమాను తిరస్కరించారు. దీంతో ఆ ప్రాజెక్ట్ నిలిచిపోయిందని వంశీ తెలిపారు. తర్వాత భానుప్రియకు బదులుగా విజయశాంతిని కూడా అనుకున్నప్పటికీ, సినిమా పట్టాలెక్కలేదని అన్నారు.





## నల్ల బెల్లం, తెల్ల బెల్లం.. వీటిలో ఆరోగ్యానికి ఏది బెస్ట్?

మన వంటకాల్లో, ముఖ్యంగా పండుగ ప్రసాదాల్లో బెల్లానికి ప్రత్యేక స్థానం ఉంది. పూర్వం నుంచి మన పెద్దలు పంచదార కంటే బెల్లాన్నే ఎక్కువగా వాడేవారు. అయితే, నేటి కాలంలో మార్కెట్లో రంగురంగుల బెల్లాలు కనిపిస్తున్నాయి. అసలు ఏ రకమైన బెల్లం వాడితే మన శరీరానికి పోషకాలు అందుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

తాటి బెల్లం

అన్ని రకాల బెల్లాల్లో తాటి బెల్లం మంచిదని చెబుతారు. ఇది తాటి చెట్టు నుంచి తీసిన నీరా ద్వారా తయారవుతుంది. ఇందులో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. రక్తహీనతతో బాధపడేవారికి ఇది ఒక అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా బాడీ డిటాక్స్ అవుతుంది.

చెరకు బెల్లం


మనం నిత్యం వాడేది చెరకు బెల్లం. ఇది శక్తిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఇందులో మనం గమనించాల్సింది రంగు. మార్కెట్లో తెల్లగా లేదా పసుపు రంగులో మెరిసిపోయే బెల్లం కనిపిస్తే అది కెమికల్స్ కలిసిన బెల్లం అని గుర్తుంచుకోవాలి. సహజమైన పద్ధతిలో తయారైన బెల్లం ముదురు గోధుమ రంగులో లేదా నలుపు రంగులో ఉంటుంది. రంగు తక్కువగా ఉన్న బెల్లమే ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

కొబ్బరి బెల్లం

కొబ్బరి పువ్వుల నుంచి తీసిన రసంతో ఈ బెల్లం తయారు చేస్తారు. ఇది దక్షిణ భారతదేశంలో కొన్ని చోట్ల కనిపిస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడుతుంది.

ఏది మంచిది?

ఆరోగ్య పరంగా చూస్తే తాటి బెల్లం ఝఖశ్రీఎ జీుస్త్రమొదటి స్థానంలో ఉంటుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగవు. ఇక సాధారణ చెరకు బెల్లం కొనేటప్పుడు అది ముదురు రంగులో, గట్టిగా ఉండేలా చూసుకోవాలి. తెల్లటి బెల్లం తయారీలో సోడియం కార్బోనేట్ వంటి రసాయనాలు వాడతారు. ఇవి ఆరోగ్యానికి హానికరం. కాబట్టి, మీరు ఇకపై బెల్లం కొనేటప్పుడు కేవలం రుచిని మాత్రమే కాకుండా, అది ఏ రకమో మరియు దాని రంగును బట్టి సరైనది ఎంచుకోండి. తీపి తింటూనే ఆరోగ్యాన్ని కాపాడుకోండి.



## ఉదయాన్నే ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగితే ఏమవుతుందో తెలుసా..?

మన వంటగదిలో పోపు పెట్టాలన్నా, వంటకానికి మంచి సువాసన రావాలన్నా కరివేపాకు ఉండాల్సిందే. అయితే కరివేపాకు కేవలం రుచి కోసం మాత్రమే కాదు.. దానిలో దాగి ఉన్న పోషకాలు ఆరోగ్యానికి ఒక రక్షణ కవచంలా పనిచేస్తాయి. ముఖ్యంగా ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో కరివేపాకు మరిగించిన నీటిని తాగడం వల్ల అనేక వ్యాధులను దూరం పెట్టవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

జీర్ణక్రియకు దివ్యౌషధం

కరివేపాకు నీరు శరీరంలోని జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తుంది. ఇది మలబద్ధకం, గ్యాస్, కడుపులో మంట వంటి సమస్యలను సమర్థవంతంగా తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుచుకోవాలనుకునే వారికి ఇది ఒక సహజ సిద్ధమైన పరిష్కారం.

మధుమేహం - కొలెస్ట్రాల్ నియంత్రణ

మధుమేహ వ్యాధిగ్రస్తులకు కరివేపాకు నీరు ఒక వరం లాంటిది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను సాధారణ స్థితిలో ఉంచడానికి సహాయపడుతుంది. అలాగే ఇందులో ఉండే కార్బజోల్ ఆల్కలాయిడ్స్, యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. బరువు తగ్గాలనుకునే వారికి..

శరీరంలోని మెటబాలిజంను పెంచడంలో కరివేపాకు కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కొవ్వు పేరుకుపోకుండా నిరోధించడమే కాకుండా శరీర బరువును ఆరోగ్యకరంగా తగ్గించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారు తమ మార్నింగ్ డ్రింక్‌గా దీనిని ఎంచుకోవచ్చు.

జుట్టు - చర్మ సౌందర్యం

కరివేపాకులో విటమిన్ ఎ, బి, సి, ఇ తో పాటు ఇనుము, కాల్షియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. తలలో రక్త ప్రసరణను మెరుగుపరిచి జుట్టు రాలడం, చుండ్రు వంటి సమస్యలను తగ్గిస్తుంది. జుట్టు మందంగా, బలంగా పెరిగేలా చేస్తుంది. ముఖంపై నల్లటి మచ్చలు, పిగ్మెంటేషన్, పొడి చర్మం సమస్యలకు కరివేపాకు నీరు చక్కటి పరిష్కారం. ఇది చర్మ రంగును మెరుగుపరిచి మెరిసేలా చేస్తుంది.

ఎలా తయారు చేయాలి?

కొన్ని తాజా కరివేపాకులను నీటిలో వేసి బాగా మరిగించాలి. ఆ నీరు గోరువెచ్చగా అయ్యాక వడకట్టుకుని పరగడుపున తాగాలి.

## ఉఫ్ అని ఊదేస్తాడురా.!

2025వ సంవత్సరం విరాట్ కోహ్లీకి అద్భుతమైన సీజన్ అని చెప్పొచ్చు. 17 ఏళ్ల తర్వాత ఐపీఎల్ ట్రోఫీ, ఏడాది చివర్లో దక్షిణాఫ్రికాపై రెండు సెంచరీలు, ఆస్ట్రేలియాతో చివరి వన్డేతో కంబ్యాక్.. ఇలా కోహ్లీ ప్రతీ దానిలోనూ అద్భుతంగా రాణించాడు. ఇక 2026లో కూడా విరాట్ కోహ్లీ మూడు కీలక మైలురాళ్లు చేధించే అవకాశం ఉంది. మొదటిది.. ఐపీఎల్ చరిత్రలో 9 వేల పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ రికార్డుల్లోకి ఎక్కనున్నాడు. అందుకే కేవలం 339 పరుగులు మాత్రమే చేయాల్సి ఉంది. ప్రస్తుతం కోహ్లీ 259 ఇన్నింగ్స్‌లలో 8661 పరుగులు చేశాడు. అలాగే గత మూడు ఐపీఎల్ సీజన్లలోనూ 600 పరుగుల కంటే ఎక్కువే చేశాడు కోహ్లీ.రెండోది.. వన్డే క్రికెట్‌లో 15 వేల పరుగులు పూర్తి చేసిన రెండో బ్యాటర్‌గా కోహ్లీ రికార్డు సృష్టించవచ్చు. సచిన్ 452 ఇన్నింగ్స్‌లలో 18426 పరుగులు చేశాడు. ప్రస్తుతం కోహ్లీ 296 ఇన్నింగ్స్‌లలో 14557 పరుగులతో రెండవ అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. 15 వేల పరుగుల మైలురాయిని చేరుకోవాలంటే మరో 443 పరుగులు అవసరం. మూడోది.. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకునే ఛాన్స్. 2026లోనే కోహ్లీ దీనిని సాధించవచ్చు. ప్రస్తుతం అతడు 623 ఇన్నింగ్స్‌లలో 27975 పరుగులు చేశాడు. కోహ్లీ కంటే ముందు కుమార సంగక్కర 28016 పరుగులతో ఉన్నాడు. ఈ రికార్డును అధిగమించడానికి కోహ్లీకి కేవలం 42 పరుగులు మాత్రమే అవసరం. న్యూజిలాండ్‌తో జరిగే 2026 తొలి మ్యాచ్‌లోనే ఈ ఘనత సాధించే అవకాశం ఉంది.




## కోహ్లీ అంటే ఆమాత్రం ఉండాలి మరి..

భారత మహిళా క్రికెట్ జట్టులో కొత్త మెరుపులు మెరిపిస్తున్న యువ సంచలనం వైష్ణవి శర్మ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్‌లో అరంగేట్రం చేసి తన బౌలింగ్‌తో ప్రత్యర్థులను వణికించిన ఈ కుర్రది, ఇప్పుడు మైదానం బయట తన మనసులోని మాటను బయటపెట్టి అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

టీమిండియా లేడీ క్రికెటర్ వైష్ణవి శర్మకు సంబంధించిన ఒక వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోలో ఒక ఇంటర్వ్యూయర్ ఆమెను "మీకు ఇప్పటివరకు కనిపించిన క్రికెటర్లలో అత్యంత అందమైన క్రికెటర్ ఎవరు?" అని అడిగారు. దీనికి వైష్ణవి ఏమాత్రం తడబడకుండా వెంటనే విరాట్ కోహ్లీ అని సమాధానం ఇచ్చింది. "విరాట్ కోహ్లీలో ఒక రకమైన ఛార్మ్ ఉంటుంది. అది రికార్డుల విషయంలో కావచ్చు, కెప్టెన్సీలో కావచ్చు లేదా అతని ఫిట్‌నెస్ విషయంలో కావచ్చు.. ప్రతిదీ అద్భుతం. ఆయన మంచి ఫీల్డర్, మంచి వ్యక్తి, పైగా చూడటానికి చాలా బాగుంటారు. ఇంకా ఏం కావాలి?" అంటూ కోహ్లీపై తనకున్న అభిమానాన్ని చాటుకుంది.

శ్రీలంకతో జరిగిన 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో వైష్ణవి శర్మ తన అంతర్జాతీయ క్రికెట్ ప్రయాణాన్ని ఘనంగా ప్రారంభించింది. డిసెంబర్ 21న జరిగిన మొదటి మ్యాచ్‌లో వికెట్లు తీయకపోయినప్పటికీ, తన పొదుపైన బౌలింగ్‌తో (ఎకానమీ 6.26) అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత జరిగిన రెండో, నాలుగో మ్యాచ్‌ల్లో రెండేసి వికెట్లు పడగొట్టి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించింది. మొత్తం 5 మ్యాచ్‌ల్లో 5 వికెట్లు తీసి సెలక్టర్ల దృష్టిలో పడింది. కేవలం 20 ఏళ్ల వయసులోనే టీమిండియా జెర్సీ ధరించి సత్తా చాటడం విశేషం.

వైష్ణవి శర్మ నేపథ్యం కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. 2005 డిసెంబర్ 18న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్ నగరంలో జన్మించిన వైష్ణవి తండ్రి ఒక జ్యోతిష్కుడు. తన కూతురు భవిష్యత్తు క్రికెట్లోనే ఉందని ఆయన ముందే గుర్తించారేమో.. వైష్ణవికి కేవలం 4 ఏళ్ల వయసున్నప్పటి నుంచే ఆయన క్రికెట్ బ్యాట్ పట్టించి దగ్గరలోని మైదానంలో ప్రాక్టీస్ చేయించడం మొదలుపెట్టారు. తండ్రి నమ్మకాన్ని నిజం చేస్తూ వైష్ణవి ఇప్పుడు దేశం గర్వించే స్థాయికి ఎదిగింది. ప్రస్తుతం ఆమె వయసు 20 ఏళ్లు మాత్రమే కావడంతో, భారత మహిళా క్రికెట్ భవిష్యత్తు ఆశాకిరణంగా ఆమెను విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com